ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.27.05.25 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ వ్యాప్తంగా గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎత్తిపోతల ప్రాజెక్టులు నిర్మిస్తామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చెప్పారు.
2. దేశంలో సాంప్రదాయ విలువలను కాపాడుతూనే, భవిష్యత్ విద్యకు 2020 జాతీయ విద్యా విధానం అమలు చాలా అవసరమని - కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.
3. ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 2025 ఈరోజు దక్షిణ కొరియాలోని - గుమిలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు పురుషుల 10 వేల మీటర్ల పరుగు పందెంలో భారత్ బంగారు పతకాన్ని గెలుచుకుంది.
4. నైరుతి రుతు పవనాల ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

---------------------------

**నిర్మల్ జిల్లా**

తెలంగాణ వ్యాప్తంగా గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎత్తిపోతల ప్రాజెక్టులు నిర్మిస్తామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చెప్పారు. అదిలాబాద్ జిల్లా లో ప్రాణహిత నది పై ప్రాజెక్టు నిర్మించాలని కాని అనుకోని పరిస్థితులో ప్రాజెక్ట్ చేపట్టలేక పోయామన్నారు. ఈరోజు నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

---------- బైట్ సీతక్క ---------

పీటీసీ/నిర్మల్

----------------------

**PRADHAN EDUCATION**

దేశంలో సాంప్రదాయ విలువలను కాపాడుతూనే, భవిష్యత్ విద్యకు 2020 జాతీయ విద్యా విధానం అమలు చాలా అవసరమని - కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన మీడియా నెట్‌వర్క్ విద్యా సదస్సులో మంత్రి మాట్లాడుతూ... జాతీయ విద్యా విధానం ఒక దార్శనిక విధానంగా ఉద్భవించిందని, ఇది దేశంలో అభ్యాస భవిష్యత్తును రూపొందిస్తుందని చెప్పారు. భారతదేశం మౌలిక సదుపాయాలు, సమ్మిళితత్వం, ఆధునీకరణపై విద్యా రంగంలో గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన అన్నారు. దేశంలో 5 నుండి 23 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు దాదాపు 30 కోట్ల మంది ఉన్నారని, ఇది దేశంలో విద్యా సంస్కరణల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

---------- బైట్ ధర్మేంద్ర ప్రధాన్ ----------

**NSD**

-------------------------

**BJP-LAKSHMAN**

NDA ప్రభుత్వ 11 సంవత్సరాల పాలనలో "అప్రకటిత అత్యవసర పరిస్థితికి" 11 సంవత్సరాలు నిండిందని, దేశం "BJP ప్రభుత్వంతో నాశనమైందని" కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను రాజ్యసభ సభ్యుడు, BJP జాతీయ OBC మోర్చా అధ్యక్షుడు - డాక్టర్ కె. లక్ష్మణ్ ఖండించారు. ఈరోజు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ లక్ష్మణ్... గత 11 సంవత్సరాలలో భారతదేశం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అన్నారు. గత 11 సంవత్సరాలలో సాధించిన పురోగతిని ఖర్గే

జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గత 11 సంవత్సరాల కాలంలో ఎన్ డీ ఏ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని చెప్పుకొచ్చారు.

**MSL**

------------------------

**మహబూబ్ నగర్ జిల్లా**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అధికారులను కోరారు. జిల్లాలో ఈ రోజు జరిగిన దిశ కమిటీ సమావేశానికి అరుణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను సమీక్షించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

**------ MP DK ARUNA BYTE ----------**

**పీటీసీ/మహబూబ్ నగర్**

------------------------

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

## NVSS PRABHAKAR

రాష్ట్ర అభివృద్ధి మార్గంలో ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ MLA డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. ఇటీవల జరిగిన, నీతిఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం మంచి

పరిణామం అనచెబుతూ.. ప్రభాకర్ కేంద్ర సూచనల ప్రకారం, తెలంగాణలో కేంద్ర పథకాల అమలు, MSMEలకు పెండింగ్ ఉన్న సబ్సిడీలు విడుదల వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

**PN**

---------------------

**DIED**

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ గచ్చిబౌలిలోని AIG ఆసుపత్రిలో ఈ ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు. 2009 రాజకీయ ప్రస్థానం ప్రారంభించి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచి అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018,2023 శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేశారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం ఇంఛార్జిగా ఉన్నారు.

**PTC/KMM**

----------------------

**BJP**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 1,600 కోట్ల రూపాయల గిరిజన సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యకర్తలు, బాధిత లబ్ధిదారులు హైదరాబాద్‌లోని పరిశ్రమల కమిషనర్ కార్యాలయం వద్ద భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ BJP గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు - డాక్టర్ కళ్యాణ్ నాయక్.... గిరిజన సబ్సిడీ బకాయిలు ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు.

**PN**

-----------------------

**ASIAN ATHLETICS**

ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 2025 ఈరోజు దక్షిణ కొరియాలోని - గుమిలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 60 మంది సభ్యుల భారత బృందం పాల్గొంటుంది. తొలి రోజు అథ్లెటిక్స్ లో పురుషుల 10 వేల మీటర్ల పరుగు పందెంలో భారత్ కు చెందిన - గుల్వీర్ సింగ్ - బంగారు పతకాన్ని సాధించారు. ఈ రేసును 28 నిమిషాల, 38.63 సెకన్లలో అధిగమించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. అంతకుముందు, పురుషుల 20 కిలో మీటర్ల రేసు నడకలో సెర్విన్ సెబస్తియాన్ - 1 గంట, 21 నిమిషాల, 13.6 సెకన్లలో పూర్తి చేసి, కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.

**NSD**

----------------------

**MET**

ఉభయ తెలుగు రాష్ట్రాలతో సహా పలు ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో కూడా ఇటువంటి పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని ఆ శాఖ అధికారి శ్రీనివాస్ GNRS తెలిపారు.

----------- బైట్ శ్రీనివాస్ ----------

రానున్న మూడు రోజుల్లో తెలంగాణ అంతటా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా గడిచిన 24 గంటల్లో నారాయణపేట జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయని, తెలంగాణలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది.

**PN**

-----------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. ఇప్పటికే ప్లే ఆఫ్‌స్‌కు అర్హత సాధించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచే అవకాశం పొందడానికి ఈ మ్యాచ్ లో విజయం సాధించాలని పట్టుదలతో ఉంది.

**NSD**

-----------------

**ములుగు జిల్లా**

ములుగు జిల్లా వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం - దరఖాస్తుదారులకు నిన్నటి నుండి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఇంటర్వ్యూలో భాగంగా లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ రాజ్యలక్ష్మి తెలిపారు.

------------ **బైట్ రాజ్యలక్ష్మి** ----------

**పీటీసీ/ములుగు**

--------------------

ఎండ్

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 27th MAY, 2025**
**SDP:HR (Released at 16:18) PAGE NO: 01**

**MET:** The Meteorological Centre announced today that conditions are favourable for the further advance of the Southwest (WE) Monsoon into several regions including the two Telugu States over the next 2–3 days. Under the influence of the advancing monsoon, heavy to very heavy rainfall is likely to occur at isolated

places in few districts of State. Similar weather conditions are expected to continue in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, and Nirmal districts they after tomorrow. Heavy rainfall is also likely to occur at isolated places across Telangana over the next 72 hours. During the past 24 hours, heavy rainfall was reported at isolated locations in Narayanpet district, while a few other places across Telangana also received rainfall, the report added. PN 10

**DIED:** BRS leader and former MLA from Wyira constituency, Banothu Madan Lal, passed away this morning while undergoing treatment at AIG Hospital in Gachibowli following a heart attack. He was 62. Madan Lal began his political journey in 2009 and won the Wyira Assembly seat in 2014 on a YSRCP ticket before joining the BRS. He contested from BRS in the 2018 and 2023 Assembly elections and was currently serving as the party's in-charge for the Wyira constituency. Chief Minister A Revanth Reddy expressed shock over the death of Banothu Madan Lal. He expressed his deepest condolences to the bereaved family. BRS President and former Chief Minister Chandrasekhar Rao and Working President K T Rama Rao and others also expressed deep sorrow. PTC/KMM 10

**KTR:** BRS Party Working President K T Rama Rao has left for London and the United States to participate in a series of high-profile events, including Telangana Formation Day celebrations and the BRS Party's Silver Jubilee festivities. In the United Kingdom, Taraka Rama Rao will deliver the keynote address at India Week 2025 in London, hosted by Bridge India, where he will highlight Telangana's development model under the BRS regime. In the United States, He will attend the Telangana Formation Day and BRS Silver Jubilee celebrations on June 1 at the Comerica Centre in Frisco, Texas. On June 2, he will engage with Indian students at the University of Texas at Dallas, discussing innovation, entrepreneurship, and youth leadership, a party statement said today. MIDDAY 10